ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 01.06.2026 సమయం. 01.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల మార్పిడి, తక్కువ నీటి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుకు సూచించారు.

2. భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దూరదృష్టి వల్లే నేటి అఖండ భారతం సాధ్యమైందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు.

3. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆరోపించారు.

4. రాష్ట్రంలో ఈరోజు అక్కడక్కడ ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, మరి కొన్ని రోజులు అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**CM REVIEW**

వర్షా కాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం... ఎల్ నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తక్కువ నీరు వినియోగించుకొనే పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత

అధికారులకు సూచించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత ప్రాధాన్యాన్ని రైతులకు వివరించాలన్నారు.

(DESK)

**GAJENDRA SINGH SHEKHAWAT**

దేశ సమగ్రతకు ఉక్కు సంకల్పంతో పునాదులు వేసిన 'భారతరత్న' సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో గత రాత్రి అత్యంత వైభవంగా జరిగాయి. 'భారత్ భారతి' ఆధ్వర్యంలో జరిగిన ఈ 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ.... సర్దార్ పటేల్ కేవలం ఒక చారిత్రక వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక 'కాలాతీత శక్తి' అని అభివర్ణించారు. 'బ్రిటిష్ పాలకులు భారత్‌ను 562 చిన్న చిన్న రాజ్యాలుగా విభజించి, దేశాన్ని బలహీనపరిచి వెళ్లాలని చూశారని పేర్కొన్నారు. ఆ సమయంలో సర్దార్ పటేల్ తన అద్భుతమైన దౌత్యం, రాజనీతిజ్ఞత, ధైర్యంతో ఆ సంస్థానాలన్నింటినీ ఒకే తాటిపైకి తెచ్చి, నేటి అఖండ భారతావనిని నిర్మించారని తెలిపారు. ఒకవేళ సర్దార్ పటేల్ లేకపోతే, నేడు మనం చూస్తున్న భౌగోళిక భారతం ఉండేది కాదని స్పష్టం చేశారు.

(DESK)

**MINIMUM WAGES…**

తెలంగాణ లో కోటి మందికి పైగా కార్మికులకు పెంచిన కనీస వేతనాలు నేటి నుండి అధికారికంగా అమల్లోకి వచ్చాయి. కేటగిరీల వారిగా కనీస వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కనీస వేతనాల పరిధిలోకి కొత్తగా పది రంగాలను చేర్చడంతో మొత్తం ఉపాధి రంగాల సంఖ్య 77 కు చేరింది. వేర్వేరు షెడ్యూల్డు రంగాలకు, వేర్వేరు వేతనాలు కాకుండా అందరికీ ఒకేవిధమైన వేతనాల కోసం ప్రభుత్వం ఏకీకృత నమూనా ప్రవేశ పెట్టింది. ఈ కొత్త

ఉత్తర్వులతో కార్మికులకు భారీగా ప్రయోజనం కూరనుందని కార్మిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

(DESK)

**PONNAM PRABHAKAR…**

కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల్లో భాగంగా ఈరోజు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు గోదావరిలో పుణ్య స్నానం ఆచరించి మహా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. సరస్వతి పుష్కరాలలో లక్షలాది మంది భక్తులు పాల్గొని పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ముక్తేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. కాగా, సరస్వతీ అంత్య పుష్కరాలు నేటితో ముగియనున్నాయి.

BYTE … PONNAM

(DESK)

**CM – EDUCATION …**

పాఠశాల విద్యలో తెలంగాణ రాష్ట్రం పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, కేంద్ర విద్యాశాఖ ‘‘పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్’’లో పేర్కొనడం తమ ప్రభుత్వ రెండేళ్ల కృషికి నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూళ్ల ఏర్పాటు, నూతన ఉపాధ్యాయుల నియామకం, డిజిటల్ విద్యకు ప్రాధాన్యం, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, డ్రాపౌట్ల నియంత్రణ వంటి అంశాలపై బలమైన కార్యాచరణ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం పూర్తయి భవిష్యత్‌లో ఈ పాఠశాలలు దేశ విద్యా వ్యవస్థలో తెలంగాణ స్థానాన్ని మొదటి స్థానంలో నిలబెడతాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ లక్ష్య సాధనలో కేంద్రం ఇచ్చిన నివేదికలో పేర్కొన్న ఫలితాలు ప్రేరణగా నిలిచాయని వివరించారు.

(DESK)

**BJP – RAMACHANDER RAO…**

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అన్నారు. నాగోల్‌లో జరిగిన రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రజాదరణ పొందుతుందని, పార్టీకి అవకాశాలు లేవనుకున్న ప్రాంతాల్లో కూడా కార్యకర్తల కృషితో ఘన విజయాలను సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో రైతుల సమస్యలు, ధాన్యం సేకరణ లో ప్రభుత్వం విఫలమైందన్నారు. పార్టీ సైద్ధాంతిక విలువలు, భవిష్యత్తు కార్యాచరణ, ప్రజలతో మమేకం కావడం పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

(DESK)

**CM ASIFABAD VISIT…**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సాయంత్రం కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా కెరమెరి మండలం కొత్తారి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించిన అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ పైలాన్ ను ఆవిష్కరిస్తారని చెప్పారు. ఆ వెంటనే కాగజ్‌నగర్ చేరుకొని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి, స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. అనంతరం మంచిర్యాల మీదుగా రాత్రి పది గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని వెల్లడించారు.

(PTC, ASF)

**SIRCILLA – UPADI KOOLI**

ఉపాధి హామీ పథకంలో వేతనం పెంచడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఉపాధి హామీ పథకం మహిళా కూలీ చిరుత వెంకటలక్ష్మి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ.....

బైట్ … చిరుత వెంకటలక్ష్మి ఉపాధి హామీ కూలీ,

(PTC, RS)

**NIRMAL – COLLECTOR**

మక్కల కొనుగోళ్లలో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మే 30 నాటికే లక్షా 34 వేల మెట్రిక్ టన్నుల మక్కల కొనుగోలు చేశామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు 2,400ల రూపాయలు ఉండటంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చారని తెలిపారు.

బైట్... కలెక్టర్ భవేష్ మిశ్రా

(PTC, NRML)

**WEATHER REPORT...**

తెలంగాణలో మరి కొన్ని రోజులు అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి, వనపర్తి, గద్వాల్, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో ఈ రోజు గరిష్ట ఉష్ణోగ్రతలు ఇంచుమించుగా 40 నుండి 44 డిగ్రీల స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. కాగా, రాబోయే నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు బలంగా ప్రారంభం కానున్నాయని పేర్కొంది.

(DESK)

**KARIMNAGAR – CH VIDYASAGAR RAO...**

యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కొనసాగాలని బీజేపీ సీనియర్ నేత , మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో నిర్వహించిన బిజెపి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో విద్యాసాగర్ రావు మాట్లాడారు. స్వావలంబన, స్వాభిమానం ఆలోచనలతో ప్రభుత్వాలు వ్యవహరించాలని సూచించారు.

(PTC, KRMNR)